## తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు

# దామోదరం సంజీవయ్య

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఘననివాళి అర్పించిన ఎస్పీ



**బాపట్ల - నవభూమి :** తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం దామోదరం సంజీవయ్య విద్యాభ్యాసం, నిస్వార్ధ రాజకీయ జీవితం గురించి పోలీస్ సిబ్బందికి వివరించారు. మిఠాయిలు పంచి సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు నగరంలో నేడు అంతర్భాగంగా ఉన్న కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద దళిత కుటుంబంలో మునెయ్య, సుంకలమ్మ దంపతులకు 1921 ఫిబ్రవరి 14న దామోదరం సంజీవయ్య జన్మించారని తెలిపారు. స్వగ్రామంలో 4వ తరగతి వరకు చదివి కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ పాఠశాలలో విద్యను అభ్యసించి,కర్నూలు మున్సిపాలిటి ఉన్నత పాఠశాలలో చేరి 1938 లో ఎస్.ఎస్.ఎల్.సి జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడన్నారు. సంజీవయ్యకు చదువు పట్ల అమిత ఆసక్తిని గుర్తించిన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సంజీవయ్య చదువులో ఒక్కో మెట్టు ఎక్కుతు మద్రాస్‌లో న్యాయవిద్యను అభ్యసించారాని తెలిపారు. పిన్న వయస్సులోనే రాజకీయాలలోకి ప్రవేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లలో పలు మంత్రిపదవులు చేపట్టారన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందన్నారు. 1960లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత ముఖ్యమంత్రి గా కీర్తినీ ఆర్జించారని తెలిపారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రేస్ కమిటి అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన నిస్వార్ధ రాజకీయ నాయకుడు సంజీవయ్య అని తెలిపారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య ఇలాంటి మహనీయుల వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ డిపిఓ లో విధులు నిర్వహించే వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్ ఆసుపత్రులలోలలో ఖాళీగా ఉన్న వైద్య,

# పారామెడికల్ పూర్తి చేయాలి






నవభూమి
జిల్లా అనుబంధం
15 ఫిబ్రవరి,2025 శనివారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in


## సాంబకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

# వైయస్ జగన్

- మిఠాయిలు తినిపించిన వైసిపి అధినేత మాజీ సీఎం
- ఆయన ఆశీస్సులు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను



**అనంతపురం ఫిబ్రవరి 14 నవభూమి** వైసిపి నేత ఆలూరు పుట్టినరోజు సందర్భంగా వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బెంగళూరులోని దేవనహల్లి ఎయిర్ పోర్టులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ నేపథ్యంలో సాంబశివారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షల ను తెలియజేశారు. మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు పొందడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ప్రత్యేక క్షణం నాకు కొత్త ఉత్సాహాన్ని శక్తిని ఇచ్చింది. ఆయన ఆశీర్వాదంతో ప్రజాసేవలో మరింత అంకిత భావంతో ముందుకు సాగుతానని సాంబ శివా రెడ్డి స్పష్టం చేశారు.అనంతపురం నగరంలో ఘనంగా సాంబ పుట్టినరోజు వేడుకలు అనంతపురం నగరంలోని ఆలూరు శివా రెడ్డి స్వగృహంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేశారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంబశివారెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని సుఖ, సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే శింగనమల నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ఆలూరు సాంబశివా రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఫోన్ల ద్వారా సాంబశివారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సోషల్ మీడియా ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో గొల్లవిల్లి విద్యార్థుల ప్రతిభ



## బాధిత విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



**దెందులూరు .ఫిబ్రవరి 14** చెరువులో పడి మృతి చెందిన సీతంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థి గణేష్ కుటుంబానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు తోట ఎడ్వాడా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు చేయి చేయి కలిపారు రూ 33 వేల రూపాయలు నగదును సమకూర్చి శుక్రవారం బాధ్యత కుటుంబానికి వెళ్లి ఎంఈఓ ఏవీఎన్వి ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తోట ఎడ్వర్డ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థి చెరువులో పడి మృతి చెందటం నేటికి తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు తమ వంతు కర్తవ్యం గా మానవతా దృక్పథంతో ఈ విషయం తెలిపిన వెంటనే ఉపాధ్యాయులందరూ స్పందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ నగదును ఈరోజు అంతసేపు జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత రాజ్యలక్ష్మి .విజయకుమార్ రామకృష్ణ ఉపాధ్యాయులు ఉన్నారు


## ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్‌ని సన్మానించిన టిపిడి నాయకులు



**ఎర్రగొండపాలెం. నవభూమి.**మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ ని పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో కలిసిన మండల పార్టీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ . ఉప్పల హనుమంతు , పుల్లలచెరువు మాజీ ఎంపీటీసీ కాయకోకుల ఇదెమ్మ నాయుడు . కృష్ణ. వెంకటేశ్వర్లు మరికొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు

## బిసి నాయకులు నూతన రెవెన్యూ అధికారి సన్మానం

**ఎర్రగొండ పాలెం నవభూమి** ఎర్రగొండపాలెం నూతన మండల రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నలగాటి మల్లికార్జున నాయుడు ని ఎర్రగొండపాలెం నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతులవెంకటేశ్వర్లు సమన్వయ కమిటీ చైర్మన్ జిడ్డు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ధనుంజయ సారధి. గౌరవ సలహాదారుడు బంగ్లావెంకటసుబ్బయ్య అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు . యువజన.. సంఘం అధ్యక్షులు ఎలకా సుబ్బారావు సిపిఐ నాయకులు కృష్ణ గౌడ్ . పట్టణ గౌరవ అధ్యక్షులు మూఢమంచు బాలయ్య గారు బీసీ నాయకులు పోకూరి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన మండల రెవెన్యూ అధికారి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



### మా సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్యే ఆనందరావుకు

# సమగ్ర శిక్షణ ఉద్యోగస్తుల వినతి

**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గంలో విద్యా శాఖలో పనిచేయుచున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వారు సమస్యల్లో పరిష్కారం కోరుతూ గౌరవ శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ద్వారా గౌరవ విద్యాశాఖ మంత్రవర్యులు నారా లోకేష్ బాబు గారికి వినిత పత్రాన్ని సమర్పించడం జరిగినది మా న్యాయమైన డిమాండ్లు:-1 సమగ్ర శిక్షలో పనిచేయుచున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి 2. హెచ్ ఆర్ పాలసీన అమలు చేయాలి 3. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి 4. మినిమం టైం స్కేల్,హెచ్ ఆర్ ఎ వేతనాలను పెంచాలి 5. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానం రద్దుచేసి ఫుల్ టైం ఒకేషనల్ టీచర్ గా మార్చి వేతనాలను పెంచాలి 6. అవుట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం టైం స్కేల్ అమలు చేయాలి 7. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి 8. వేతనాలతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలి మెరుగైన హెల్త్ స్కీమ్ ను అమలు చేయాలి 9. మరణించిన ఉద్యోగులు కుటుంబాలను ఆదుకుని కారుణ్య నియామకాలు చేపట్టాలి 10. మహిళా ఉద్యోగులకు చైల్డ్



కేర్ లీవులు మంజూరు చేయాలి ఈ కార్యక్రమంలో నూకపెయ్యి గంగాధర్ రావు, బత్తుల శీను, మెండు శ్రీను, తంగేళ్ల శీను, గూటము నాగన్న, పోలిశెట్టి కుమార్, ఆర్ రమాదేవి, పండు మురళి, జె నాగలక్ష్మి, రెహమాన్, జెనిపెల్లి అశోక్ బాబు, నెల్లి వెంకటరావు, నేదునూరి త్రినాథ్, దొంగ నాగమల్లేశ్వరరావు, బొంతు వరలక్ష్మి, విత్తనాల వెంకటరమణ, ఎం సూర్య శేఖర్ సిహెచ్ దుర్గారావు మొదలైన వారు పాల్గొన్నారు

### ఆయుష్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్య,

# పారామెడికల్ పూర్తి చేయాలి

- 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయండి
- వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రం
- అందజేసిన రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ నాయకులు



**అనంతపురం ఫిబ్రవరి 14 నవభూమి** ఆయుష్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ,హోమియో డిస్పెన్సరీ లలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్ట్ లు, పారా మెడికల్ సిబ్బందిని నియమించాలని, 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్.బండారు నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ పొగుల కుమారయ్య, దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్.వీరబోయిని నాగేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్.డాక్టర్.నల్లపాటి తిరుపతి నాయుడు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆయుర్వేద, హోమియోపతి,యునాని, నాచురోపతి వైద్యుల సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. జాతీయ ఆయుష్ మిషన్(నామ్ ) నామ్ లోని ముఖ్య భాగాలలో ఆయుష్ సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏ ఏ ఎం -ఆయుష్), ఆయుష్ విద్యా సంస్థలు మొదలైనవి ఉన్నాయన్నారు.నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా అమలు చేయవలసి వాటిలో కొన్ని కార్యక్రమాలను మంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా సుప్రజ ఆయుష్ మెటర్నల్ %డ% నియో-నేటల్ ఇంటర్వెన్షన్ మాతా శిశు సంక్షేమం లో ఆయుష్ వైద్యం అందించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య కోసము ఆయుష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయుష్ మొబైల్ మెడికల్ యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. కారుణ్య ఆయుష్ వైద్యం తో దీర్ఘ కాలిక జబ్బులకు పాలియేటివ్ సర్వీసెస్ కొనసాగించాలన్నారు. ఆయుష్ గ్రామ్ ఎంపిక చేసిన గ్రామాలలో లేదా దత్తత తీసుకున్న గ్రామాలలో ఆయుష్ వైద్యము అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా ఆయుష్ వైద్యులను సాధ్యమైనంత త్వరగా నియమించాలని కోరడం జరిగిందన్నారు. అంతేకాక జాతీయ హెల్త్ మిషన్ ద్వారా అమలౌతున్న ఆర్ బి ఎస్ కె కార్యక్రమంలో గతంలో లాగా మరలా ఆయుష్ వైద్యులను నియమించాలని, ఎన్ ఆర్ హెచ్ లో పని చేస్తున్న ఆయుష్ వైద్యులను రెగులర్ పోస్ట్ లలో నియమించాలని వివరంగా చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ . జి. రవికుమార్, డాక్టర్ మాలిక్ తదితర ఆయుష్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఎంఎంఎస్ పరీక్షలో

# గొల్లవిల్లి విద్యార్థుల ప్రతిభ

**ఉప్పలగుప్తం (నవభూమి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లవిల్లిలో 8వ తరగతి చదువుతున్నటువంటి ముగ్గురు విద్యార్థులు దూనబోయిన లలితా మణి ప్రియ, సవరపు రష్మిత మరియు నేతల జెస్సిక ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి ఎన్ ఎం ఎం ఎస్ఎగ్జామ్స్ లో విజయం సాధించారు.ఈ ఎగ్జామ్లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఉపకార వేతనం కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది సదరు పరీక్షలో ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంక రాణి, పిఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, పరీక్షకు సన్నద్ధం చేసిన ఉపాధ్యాయులు కె.గణేశ్వర రావు, ఏవీ రామకృష్ణ, స్టాఫ్ సెక్రటరీ అడబాల శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు



# ఎమ్మెల్సీ కుటమి అభ్యర్థి రాజశేఖర్ మద్దతుగా ప్రసారం



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధి ఉప్పలగుప్తం మండలం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు అరిగేల నానాజీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు పట్టభద్రుల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించి అన్ని స్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలుని విజయానికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, అమలాపురం నియోజవర్గ యువత అధ్యక్షులు గొల్లకోటి చిన్న, కొల్లి పెద్దిరాజు, బూత్ కన్వీనర్ రొక్కల సందీప్, గొలకోటి గంగాధర్, నిమ్మకాయల రాజా, నిమ్మకాయల బుజ్జి, బోనం నాగేశ్వరరావు, ముత్యాల నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## శ్రీవిద్యాలయ స్కూల్ ప్రిన్సిపల్ జి, సురేష్



**భీమడోలు,** ఫిబ్రవరి **14** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో కూడా రాణించాలని ప్రిన్సిపల్ గేదెల సురేష్ అన్నారు. ఫిబ్రవరి 9వ తారీఖు ఆదివారం జరిగిన అబాకస్ కాంపిటీషన్లో డిస్టిక్ లెవెల్ లో ద్వితీయ బహుమతి పొందిన గరికపాటి పార్థుకి, స్టేట్ లెవెల్ లో తృతీయ బహుమతి పొందిన ముసల భాను కిషోర్ కి అబాకస్ ట్రైనింగ్ ఇచ్చిన అలేఖ్య టీచర్ కి శ్రీవిద్యాలయ స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని చదువుల్లో రాణించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడల ద్వారా శరీర దారుఢ్యం తో పాటు మానసిక ధైర్యం పెంపొందుతుందని చిన్న తనం నుంచే గెలవడం అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

# దెందులూరు నర్సింగ్ కాలేజీలో బ్లాక్ డే

**దెందులూరు.ఫిబ్రవరి14** దెందులూరు లిబి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లి లో లిబ్లాక్ డేలి . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మూడవ సంవత్సరం చదువుతున్న లిఎస్ .డి. నిషాలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన బ్లాక్ డేని నిర్వహించడం జరుగుతుంది. ఈ దినోత్సవం 2019 సంవత్సరం నుండి నిర్వహించడం ప్రారంభం అయినది .జమ్మూ - కాశ్మీర్లో 2019 ఫిబ్రవరి 14వ తేదీన పాకిస్తాన్ పుష్కరులు %జవాఖీ% కాన్వాయ్ను లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడికి పాల్పడటం జరిగింది. దీని కారణంగా %జవాఖీ% చెందిన 40 మంది భారత సైనికులు బలయ్యారు. ఈ దాడి తరువాత భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ లో 10మందికి పైగా మిలిటెంట్లు హతమయ్యారు. దేశం కోసం, దేశ రక్షణ కోసం ,ప్రతికూల వాతావరణంలో ,అత్యంత ప్రమాదకకరమైన స్థితిలో కూడా అనునిత్యం పోరాడుతున్న సైనికులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది .లిఈ కార్యక్రమంలో విద్యార్థులు మరణం చెందిన సైనికులకు ఘనంగా నివాళులర్పించారులి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో

# ప్రజలకు సేవలు అందించాలి

## సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురం, ఫిబ్రవరి 14 : నవభూమి** దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జెసి, జెడ్పీ చైర్మన్, డి ఆర్ ఓ,వివిధ దళిత సంఘాల నాయకులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జెసి శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రిగా జాతికి చేసిన సేవలను కొనియాడారు.నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు.ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొందించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. వక్తలు ప్రస్తావించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని అలాగే విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, నిజాయితీకి నిలువెత్తు రూపమైన దామోదరం సంజీవయ్య జయంతి సభలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆయన వివిధ హోదాలలో పనిచేసి పలు సంస్కరణలు తీసుకు రావడమే కాకుండా చట్టాలను కూడా రూపొందించి ఆదర్శప్రాయాలుగా నిలిచారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని జిల్లాలో ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.డిఆర్ఓ ఏ.మాలోలా మాట్లాడుతూ సమాజంలో ఎవ్వరూ తక్కువ కాదని దృఢ సంకల్పం,చిత్తశుద్ధి,దీక్షాదక్షతలు ఉంటే ఎలాంటి పదవైన పదవినైన అధిరోహించవచ్చునని నిరూపించిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని అందరం పని చేయాలన్నారు.కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టర్, తిప్పేస్వామి మాట్లాడుతూ, దేశానికి, రాష్ట్రానికి సేవ చేసిన వారు ఎంతోమంది ఉన్నారని, ఎంతోమంది సంఘసంస్కర్తలు ఉన్నారని అలాంటి వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విశిష్ట సేవలు అందించిన వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, ఆ విగ్రహాలకు తమ పిల్లలతో కలిసి వెళ్ళేటప్పుడు తల్లిదండ్రులు ఒక క్షణం నిలబడి నమస్కరిస్తే ఆ విగ్రహాల యొక్క విశిష్టతను వారి పిల్లలు తెలుసుకుంటారని తెలిపారు.జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆయన కృతజ్ఞత తెలియజేశారు. దామోదరం సంజీవయ్య గారి ఆశయాల కోసం పాటుపడుతూ వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. నిజాయితీ,చిత్తశుద్ధి, నిబద్ధతతో దళితుల సమస్యలను పరిష్కరించినప్పుడే దామోదరం సంజీవయ్య కు నిజమైన నివాళి ఇచ్చినట్టుగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చాక రెండవ ముఖ్యమంత్రి అగ్రకులాలకు చెందిన వ్యక్తులను నియమించాలన్నప్పుడు దళిత కులానికి చెందిన దామోదరం సంజీవయ్యకు ముఖ్యమంత్రి పదవి దక్కిందన్నారు. దళితులు ఎంత పెద్ద పదవిలో ఉన్నా అవినీతికి పాల్పడరు అనేందుకు దామోదరం సంజీవయ్య జీవితమే నిదర్శనమన్నారు.సామాజికవేత్త, రచయిత డి కృష్ణమూర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య వృద్ధాప్య ఫించన్లు,మధ్యాహ్న భోజన పథకం, నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు చేశారన్నారు. 1961,మే 4న 559 జీవోను జారీ చేసి ప్రమోషన్లలో ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల ఉద్యోగులకు రిజర్వేషన్ కల్పించారన్నారు.సామాజిక ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రకాశం పంతులు తర్వాత దళిత ముఖ్యమంత్రిగా పనిచేశారని, అంతేకాకుండా ఆయనకు కేటాయించిన అనేక పదవులకు న్యాయం చేశారన్నారు. మనుషుల్లో స్వార్థం పోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఎల్లన్న,పూజారి చెన్నకేశవులు, ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. సభలో పాల్గొన్న వక్తలందరూ దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఇరు రాష్ట్రాల్లోనూ, అనంతపురం జిల్లాలోనూ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి రాధిక, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట ,నవభూమి:** మండలం లోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,యువ నాయకులు బండారు సంజీవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే తెలుగుదేశం పార్టీ శ్రేణుల లక్ష్యంగా పని చేయాలని అని అన్నారు.మన ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించుకోవడం కోసం పట్టభద్రుల ఓట్లను పొందడం కోసం విశిష్ట కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్క పట్టభద్రుల వద్దకు వెళ్లి పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేసి కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీ తీసుకురావాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి



**అనంతపురం ఫిబ్రవరి 14 నవభూమి** దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ నేటి తరం దామోదరం సంజీవయ్య ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రిగా దామోదరం సంజీవయ్య విశేష సేవలు అందించారని, తెలుగు, ఇంగ్లీషు లో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి, గొప్ప వక్త దామోదరం సంజీవయ్య ని కొనియాడారు. తన విద్య,రాజకీయ ఎదుగుదలకు కులం, పేదరికం అడ్డుకాలేదని భావి తరాలకు దామోదరం సంజీవయ్య ఒక ఉదాహరణగా నిలిచారని, భావి తరాలు వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ చంద్రా రెడ్డి ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య ,కార్యాలయ పరిపాలనాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాకపల్లి వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గంలో జరిగిన విద్యానిధి విద్యాసంస్థల అధినేత నాయుడు గారి కుమార్తె వివాహానికి, స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో వాకపల్లి వారి వివాహానికి, హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పులిమే వారి వివాహనికి మరియు నల్లా గార్డెన్స్ నందు జరిగిన నల్లా వారి వివాహ వేడుకకు హాజరైన గౌరవ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణ బాబు , నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు ,అధికారి బాబ్జీ గారు, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వాకపల్లి స్వామి నాయుడు, పోలమూరి ధర్మపాల్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా సంజీవయ్య జయంతి వేడుకలు

**అనంతపురం ఫిబ్రవరి 14 నవభూమి** జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం లో దామోదరం సంజీవయ్య 104 వ జయంతిని సంస్థ కార్యదర్శి రమా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. వారి గురించి ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి,తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వారు సంయుక్త మద్రాసు ఆంధ్ర రాష్ట్రంలో అనేక మంత్రి పదవులు చేపట్టారని తెలిపారు. నీతి నిజాయితీ నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిని నేటితరం గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఎన్ ఇంతియాజ్ అహ్మద్, గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలి:సిపిఎం



**మాడుగుల ఫిబ్రవరి 14 నవభూమి** గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను వెంటనే అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. శుక్రవారం అయిన విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో బెల్ట్ షాపులు పెట్టబోమని , ఆవిదంగా పెడితే తాట తీసి పీడి యాక్టును అమలు చేయాలంటు రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయాన ప్రకటన చేసారని , కాని ఇది ఎక్కడ అమలు కావడం లెదన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోను రోడ్డు ప్రక్కన ధాబాల్లో , టీ కోట్టులో ను పాన్ షాపుల్లో సైతం విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుపుతూ ఖజానాను నింపు కుంటున్నారని తెలిపారు.దీనిపై చర్యలు తీసుకోవలసిన అదికారులు మామ్ముళ్ళు మత్తులో నిద్రపోతున్నారని అగ్రహం వ్యక్తం చేసారు.తక్కువ ధరకే మద్యం అమ్మకాలు చేపడుతున్నామని గోప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, మరలా మంగళవారం 15 శాతం అంటే 150 కోట్లు రూపాయలు మద్యం ధరలు పెంచేసారని తెలిపారు.దీన్ని అసారగ తీసుకోని మద్యం సీండి కేట్ వ్యాపారులు,విచ్చల విడిగా అదిక ధరలకు మద్యం అమ్మకాలు చేపడు తున్నారని తెలిపారు.15 సంవత్సరాల వయస్సు నుండే యువకులు త్రాగి మద్యం మత్తులో హత్య ఆచారాలకు పాల్పడు తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలోని 20 పోక్సో కేసులు నమోదు అయ్యాని తెలిపారు. సింఢి కేటు వ్యాపారులు ఎక్సైజ్ అదికారులు కుమ్మక్కై వారికి నచ్చినట్టుగా వ్యవహరి స్తున్నారని తెలిపారు.గత నెల 27 వ తేదిన ప్రజావాణీ లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసామని తెలిపారు.అయిన మద్యం బెల్ట్ షాపులు తీరు మార లేదన్నారు.గత ఐదు సంవత్సరాలు, ప్రభుత్వ మద్యం షాపులు వలన ఎక్సైజ్ అదికారులకు పని లేకపోవడం మామూళ్లు చేతికి రావకపోవడం కోన్ని ఇబ్బందులు పడినట్లు చేప్పుకోచ్చారని తెలిపారు.ఇప్పుడు గత ఐదు సంవత్సరాలు లోటును పూడ్చుకోనె పనిలో ఎక్సైజ్ అధికారులు తల



మునకలైయున్నారని తెలిపారు.మద్యం విచ్చల విడిగా అమ్మ కాలు వలన జిల్లాలోని క్రైమ్ రేటు వీపరితంగా పెరుగుతుందని తెలిపారు.గత ఏడు నెలల్లో జిల్లాలోని 20 పోక్సో కేసులు నమోదు అయ్యాయి అంటే దీన్ని బట్టి జిల్లా లోని మద్యం మత్తు యువకులు ఏ స్తాయిలో ఉన్నారో అర్ద మౌతుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఆరి కట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కూటమి నాయకులే దగ్గర ఉండి మద్యం అమ్మకాలు కోడిపందాలు, పెకాటలు అడిస్తున్నారని ఇటువంటి వ్యవస్తలో మహిళలకు మైనర్ బాలికలకు ఏమి రక్షణ ఉంటుందని ప్రశ్నించారు.ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లెవన్నారు ప్రశ్నంచడానికి పార్టీపెట్టామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారని మహిళలకు మైనర్ బాలికలపై హత్యచారాలు జరుగుతున్న మద్యం బెల్టు షాపులు అక్రమంగా నిర్వహిస్తున్న ఏచేస్తున్నారని ప్రశ్నించారు.హెూమంత్రి సోంత జిల్లా లోని మహిళలు మైనర్ బాలికలపై హత్య చారాలు జరుగుతున్న పట్టించుకోలేదన్నారు.వెంటనే గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు అరికట్టాలని మహిళలు మైనర్ బాలికపై హత్యచారాలు అరి కట్టాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## కోసిగి రేణుకా యల్లమ్మ

# జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**కోసిగి.ఫిబ్రవరి14 (నవభూమి )** ఈ నెల 17 తేదీన జరుగనున్న కోసిగి గ్రామప్రజల ఇలవేల్పు అయిన శ్రీ రేణుకా యల్లమ్మ జాతరను పురస్కరించుకుని అన్ని శాఖలు సమన్వయం తో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోసిగి తహశీల్దార్ రుద్రగౌడ్ తెలిపారు.శుక్రవారంనాడు కోసిగిలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మ అధ్యక్షత న జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో అన్ని శాఖల అధికారులతో పాటు, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జాతర జరిగే 17,18,తేదీలలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు,ఎస్ తిమ్మరాజుకు సూచించగా సాతనూరు పంపు హౌస్ నుండి క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేస్తామని, అలాగే 12 ట్యాంకర్లు తో నీటిని సరఫరా చేస్తామన్నారు.జాతరలోను, గ్రామంలోనూ నీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు.అలాగే డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.జాతర సందర్భంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందంగా 108మరో అంబులెన్స్ తెప్పిస్తున్నట్లు తెలిపారు .అలాగే జాతరను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే అదనంగా మందులు కూడా తెప్పించినట్లు ఆయన. తెలిపారు.జాతరలో కూడా మెడికాల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని తహశీల్దార్ రుద్రగౌడ్ సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పై కోసిగి కార్యదరి తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడుతూ అదనపు సిబ్బందిని పెట్టి ఎప్పటికీ అప్పుడు జాతరలోను, గ్రామంలోనూ శుభ్రం చేయిస్తామని,అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించి, ఫాగిగ్ చేస్తామన్నారు.అలాగే విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు జారలో అంగళ్లకు,దేవాలయం కు కావలసినంత విద్యుత్ సరఫరా చేసేందుకు అదనపు ట్రాన్స్ ఫార్మ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతర జరిగే రెండు రోజులు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తామన్నారు.అలాగే ఏ ఎస్సై నాయక్ మాట్లాడుతూ జాతరలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పై అధికారులు అదనపు సిబ్బందిని నియమించినట్లు



తహశీల్దార్ రుద్రగౌడ్

తెలిపారు.రథోత్సవం సమయంలో కొంతమంది జోబుదొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున కొంతమంది మఫ్టీ కానిస్టేబుళ్ల తో జాతరలో నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.పోలీసులు మూడు షిఫ్ట్ లుగా 24 గంటలు బాధ్యతలు నిర్వర్తిస్తామని ఆయన తెలిపారు.అలాగే దేవాలయం దగ్గర పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు గురించి మైక్ ధ్యారా భక్తులకు తెలుపుతూ ఉంటామన్నారు. అలాగే మాజీ జెడ్పిటిసి వెంకటేశులు మాట్లాడుతూ రథోత్సవం సమయంలో సంప్రదాయం ప్రకారం దొరల ఇంటి నుండి పూర్ణ కుంభం దేవాలయం కు వచ్చేటప్పుడు దారి లేకుండా ఉంటుందని, పూర్ణ కుంభం వచ్చే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే పెద్దలు ముత్తురెడ్డి, మణిక్యరాజు, వక్రాని వెంకటేశులు, హెూలా గుండా కోసిగయ్య లు జాతర ఏర్పాట్లపై వారి, సలహాలు, సూచనలు ఇచ్చారు.ఇందులో దేవాలయం అర్చకులు మూర్తిగౌడ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నేడు రావులపాలెంలో ప్రజా దర్బార్



**రావులపాలెం, నవభూమి:** తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలిపారు ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట మండల ప్రజానీకం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, కార్యక్రమంలో పార్టీ క్యాడర్ కూడా పాల్గొనాలని ఆయన కోరారు

# 20 నుంచి సదరం కార్యక్రమాలు



**మాడుగుల ఫిబ్రవరి 14 నవభూమి :** మండలం లోని బుద్ధిమాధ్యం కల వారికి సదరం వికలాంగుల పింఛన్లు అర్హత లో భాగంగా ఈ నెల 20 వ తేది నుండి 27 వరకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో సదరం వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు ఎంపిడిఓ కె.అప్పారావు శుక్రవారం తెలిపారు.అర్హత కలిగిన లబ్ధిదారులు పింఛన్లు పొందు నిమిత్తం షెడ్యూల్ ప్రకారం అర్హత నిర్ధరణ పరీక్షలు తిరిగి నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తగిన ధృవ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

# జవాన్లకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట,నవభూమి:**2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద కారుతో ఆత్మాహుతి బాంబు దాడి ఘటనలో మృతి చెందిన వీర జవానులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాపం ప్రకటించారు.కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి,బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవానులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.సైనికులు లేనిదే దేశ సరిహద్దులో రక్షణ లేదని సైనికుల త్యాగాలను సత్యానందరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన విజయవంతం చేయండి



**ఆత్మకూరు ఫిబ్రవరి 14 నవభూమి** స్వచ్ దివస్ కార్యక్రమ%శీ% ప్రారంభం చేసేందుకు ఆత్మకూరు పట్టణంలోని సత్రం సెంటర్ వద్దకు శనివారం ఉదయం 9 గంట లకు శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు రామనారాయణ రెడ్డి వస్తున్నారని పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమలలో ఆత్మకూరు రూరల్ మండలంలోని తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మాతా,శిశుమరణాలు,రక్తహీనత

# తగ్గించేందుకు చర్యలు

- కూడేరు, పామిడి మండలాల్లో ప్రయోగాత్మక పద్ధతిలో పైలెట్ ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయం
- రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్
- కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.కలిసి తనిఖీ చేసి
- జననీమిత్రయాప్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్





**అనంతపురం ఫిబ్రవరి 14 : నవభూమి** మాతా, శిశు మరణాలు, రక్తహీనత తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాష్ట్ర ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జననీ మిత్ర యాప్ ప్రారంభ కార్యక్రమం కూడేరు పిహెచ్సిలో చేపడుతుండగా, పైలెట్ ప్రాజెక్టు గా ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ప్రారంభించారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రోగ్రాం అధికారులు, స్వస్తి ఆర్గనైజేషన్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ కూడేరు మండలంలో తల్లి బిడ్డలకు సంబంధించి కొన్ని ప్రయోగాలు చేస్తున్నామని, ఎవరెవరికి రక్తహీనత (అనీమియా)ఉంది, రక్తహీనత వల్ల తల్లుల ప్రసూతి మరణాలు జరుగుతున్నాయని, రక్తహీనత వచ్చే ప్రెగ్నెంట్ మహిళకు సరి చేసుకోవడానికి ఏ రకమైన పద్ధతులు పాటించాలి, తదితర అంశాలపై అనేది తెలియజేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో డేటా అనాలసిస్ చేయడం జరిగిందని, దాని ప్రకారం కూడేరు, పామిడి మండలాల్లో ఎక్కువ రక్తహీనత కేసులు ఉన్నాయని, జిల్లాలో కూడేరు, పామిడి మండలంలో ప్రయోగాత్మక పద్ధతిలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇందులో కమ్యూనిటీ పార్టిసిపేషన్ స్థానికంగా ఉన్న గ్రామస్తులను భాగస్వామ్యం చేయాలని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్యంలో టీంను ఏర్పాటు చేసి ఇందులో ఏ రకమైన ఔట్కమ్స్ వస్తాయా చూసుకుని దానిని జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న వారి కోసం వెయ్యి కోట్ల రూపాయలు జీతాలకు మాత్రమే ఖర్చు పెడుతున్నామని, అందులో 500 కోట్ల రూపాయలు సిహెచ్సి వారి కోసం ఖర్చు పెడుతున్నామని, వైద్య శాఖ సిబ్బందికి బాధ్యతలు ఇచ్చామని, క్షేత్రస్థాయిలో ఎంతవరకు పనిచేసి ఫలితాలు తీసుకొస్తారు అనేది చూడాల్సి ఉందన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని యాప్ ని ఉపయోగిస్తే ఆ మహిళలో రక్తహీనత స్థాయి ఎంత ఉంది అనేది తెలుసుకోవచ్చన్నారు. డిజిటల్ టూల్స్ ని ఉపయోగించి దీనిని ఎలా మెరుగుపరచవచ్చు అనేది స్టడీ చేస్తున్నామన్నారు. స్వస్థి ఎన్జీవో సంస్థ వాతావరణంలో వచ్చే అవగాహనలో మార్పులపై పనిచేస్తుండగా, రెండవ దశలో ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు వేసవి కాలంలో వచ్చే మార్పులపై శిక్షణ ఇస్తారు. ఆ సంస్థ వారితో టైఅప్ అయి క్షేత్రస్థాయిలో పామిడి, కూడేరు మండలాలలో పైలెట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు.రక్తహీనతను తగ్గించాలంటే ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మాత్రమే పనిచేస్తే సరిపోదని, ప్రతి గ్రామం నుంచి వాలంటీర్ ని ఎంపిక చేసుకుని వారి కుటుంబంలో ఎవరైతే బాలింతలు, గర్భిణీలు, రక్తహీనత కలిగిన అమ్మాయిలు ఉన్నారో వారికి వారే గైడ్ చేస్తూ ప్రత్యేకంగా ఒక సంస్థతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం తరఫునుంచి నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే వారు పని చేసి డేటా అనలైజ్ చేశారన్నారు. కూడేరు, పామిడి పీహెచ్సీల పరిధిలో రక్తహీనత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రయోగాత్మకంగా విధానాన్ని చేస్తున్నారన్నారు. సంస్థ సభ్యులు గ్రామాలకు వచ్చి అందరితో మాట్లాడతారని, మహిళలు వారి వారి ఆరోగ్యాన్ని బాగా చూసుకుంటే పని భారం తగ్గుతుందని, స్వయంగా వ్యక్తిగతంగా వారికి వారే టెక్నాలజీని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఈ విషయమై సంస్థ సభ్యులతో చర్చించడం జరిగిందని, వారు ఒక నిర్ణయానికి వచ్చారని, వారు డిజైన్ చేసుకొని వచ్చి మాట్లాడతారని, క్షేత్రస్థాయిలో దానిని అమలు చేసేటప్పుడు ప్రోగ్రాం అధికారులు, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరు నెలల్లో మార్పు తీసుకురావాలన్నారు.అనంతరం క్షేత్రస్థాయిలో అసంక్రమిత వ్యాధులలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా విధానాన్ని ఆరోగ్య %ు% కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కోడేరు మండల కేంద్రంలోని రామగౌని అనూష, ఆర్.సంధ్య లకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షా విధానాన్ని వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా.అనుపమ జేమ్స్, డా.నారాయణస్వామి, డా.రవి శంకర్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మెడికల్ అధికారులు డా.లక్ష్మీనారాయణ, డా.సౌమ్య రెడ్డి, తహసిల్దార్ మహబూబ్ బాషా, సర్పంచ్ లలితమ్మ, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, స్వస్తి ఆర్గనైజేషన్ సభ్యులు ఉమా శంకర్, నైమిష, ఆదిత్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఘననివాళులు

# అర్పించిన ఎంపీడీవో శైలేంద్ర కుమార్

**నెల్లూరు,ఫిబ్రవరి 14,(నవభూమి)::**దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో దివంగత నేత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఎంపీడీవో వి శైలేంద్ర కుమార్, సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఈవో (పిఆర్%ు% ఆర్ డి) జె వెంకట రమేష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**మాడుగుల ఫిబ్రవరి 14 నవభూమి :** మండలం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు శుక్రవారం అన్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో లోపల బయట చుట్టూ పరిసరాల్లో శుభ్రం చేసుకోవాలని సూచించారు.కార్యాలయం లో పర్నీచర్ తో పాటు రికార్డు రూమ్ , టాయిలెట్స్ టెర్రర్ వంటి వాటినీ కూడా శుభ్రం చేసుకోవాలని చెప్పారు. అలాగే కార్యాలయాల గోడల మీద , టెర్రస్ మీద చిన్న చిన్న మొక్కలు , తుప్పలను తొలగించాలని సూచించారు.గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించాలని తెలిపారు.

## అగ్రకుల నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### తనగాల శేఖర్ మాదిగ



**దెందులూరు.ఫిబ్రవరి14** తమిళనాడు లో శివ గంగ జిల్లా లో డిగ్రీ చదువుతున్న దళిత విద్యార్థి పై జరిగిన అగ్రకుల అహంకారం తో చేసిన దాడిని తీవ్రంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ,తీవ్రంగా కండిస్తున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగాల శేఖర్ మాదిగ,బయ్యారపు రాజేశ్వరవు మాదిగ, మద్దాల తిరుపతి రావు మాదిగ, కాగీతం ఆచూత్ గౌడ్, చోడిమెళ్ల వీరయ్య మాదిగ, ఏసు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## దెందులూరు హైస్కూల్లో అంగన్వాడి టీచర్లకు శిక్షణ





**దెందులూరు ఫిబ్రవరి 14 నవభూమి** అంగన్వాడి కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆకర్షణతో కూడిన విద్యను అందిస్తూనే వారికి మంచి క్రమశిక్షణ ఆలోచన విధానం చిన్ననాటి నుండి టెక్నాలజీకి అనుగుణంగా మెదడు పనితీరు పనిచేసే విధంగా చిన్నారులను తీర్చిదిద్ద వలసిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని పెదపాడు ప్రాజెక్టు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఎ సిడిపీవో సునీల్ రాజశేఖర్ అ అన్నారు. మండలంలోని కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగనవాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చిన్నారి పిల్లల కోసం ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ అంగన్వాడి కేంద్రాలను సమర్ధవంతంగా నడుపుతూ గర్భిణీలు బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార లోపం లేకుండా సేంద్రీయ కూరగాయలు ఆకుకూరలతో మంచి ఆహారాన్ని అందిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు.



# సేవకులకు జీతాలు విడుదల చేయండి



**ఆత్మకూరు ఫిబ్రవరి 14 నవభూమి** మసీదులలో అల్లా సేవలు చేస్తున్న తమకు ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని కోరా రు. ఆ మెరకు ఆవాజ్ కమిటీ సభ్యులు నిరసన తెలిపారు.ముస్లిం సోదరులను మసీదులలో నవాజు చదివించే ఇమామ్, మోజన్ లకు వెంటనే జీతాలు ఇవ్వాలని ఆత్మకూరు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నిరసన గళం విప్పారు.ఆత్మకూరు పట్టణంలోని తూర్పు వీధి నూతన మసీదు వద్ద .ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి యస్దాన్ ఆధ్వర్యంలో జుమ్మా నవాజ్ అనంతరం స్థానిక మసీద్ ఇమామ్ మరియు ముస్లిం సోదరులతో కలిసి నిరసన తెలియపరిచారు. ఆవాజ్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు ఈ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. పది నెలలుగా వారికి రావాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆవాస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి యస్దాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వీరికి అదనంగా 5000 రూపాయలు పెంచి జీతాలు ఇస్తామని చెప్పిన విధంగా 5000 రూపాయలతో కలిపి జీతాలను ఇవ్వాలని కోరారు. మసీదు నిర్వహణకు ఇస్తామన్న 5000 రూపాయలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు.పది నెలలుగా జీతాలు లేకపోవడంతో కొన్ని ప్రాంతాలలో మసీదులో ఉండి ఇమాములు సైతం పస్తులు ఉండలేక వేరే పనులకు వెళ్తున్నారని అల్లా సేవకులను బాధ పెట్టడం మంచిది కాదని తెలిపారు. వెంటనే రావాల్సిన జీతాలను విడుదల చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో యస్దాని తోపాటు మజీద్ ఇమామ్ .ఆదిల్ హజరత్, మస్తాన్, అల్లా బకష్, వసీం అక్రమ్, నాయబ్ రసూల్, రియాజ్, అబ్దుల్లా, రహమత్ తదితరులు హాజరయ్యారు..

## సీఎం కందుకూరు పర్యటనను

# విజయవంతం చేయండి

- సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కందుకూరు,ఫిబ్రవరి 14,(నవభూమి)::**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్,జిల్లా కలెక్టర్ ఆనంద్,ఎస్పీ కృష్ణ కాంత్,జాయింట్ కలెక్టర్ కార్తీక్,సబ్ కలెక్టర్ శ్రీ పూజ తో కలిసి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నట్లు చెప్పారు.ఈ క్రమంలో ఈనెల మూడవ శనివారం కందుకూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని మంత్రి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో మంత్రులు,ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని,జిల్లాలో రామాయపట్నం పోర్టు,దగదర్తి విమానాశ్రయం, బిపిసిఎల్ రిఫైనరీ,ఇండోసోల్ సోలార్ ప్యానల్, ఫిషింగ్ హార్బర్ వంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు జిల్లాలో ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. రాబోయే రెండు మూడేళ్లలో జిల్లాకు కందుకూరు పట్టణం గేట్ వేగా మారునుందని చెప్పారు.ఈ మెగా ప్రాజెక్టుల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు కావలి, కందుకూరు పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని చెప్పారు. జల్ జీవన్ మెషిన్ పథకానికి కూడా 8400 కోట్లు జిల్లాకు మంజూరయ్యాయని, త్వరలోనే పథకానికి జలధారా అని పేరు పెట్టి పెద్ద ఎత్తున తాగునీటి పథకాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 300 కోట్లతో రహదారులపై గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఈ ప్రాజెక్టుల వివరాలను కూడా ముఖ్యమంత్రికి అందించేందుకు జిల్లా యంత్రాంగం నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామసభ తరహాలోనే ముఖ్యమంత్రి సభవేదికను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల విభాగాధిపతులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో పూర్తి బాధ్యతతో ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. తొలుత కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రదేశం వద్ద ముఖ్యమంత్రి సభా వేదిక ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే నాగేశ్వరరావు, అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టిజిపి స్పెషల్ కలెక్టర్ శీనా నాయక్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

## దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి ఎంపీడీఓ సుబ్బరాజు



**కౌతాళం, ఫిబ్రవరి14(నవభూమి న్యూస్):** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ?ఎంపీడీఓ సుబ్బరాజు మాట్లాడుతూ తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలు అందించాడన్నారు. దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి( పిఆర్ అండ్) , కార్యాలయపు పరిపాలనా అధికారి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయపు సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకపు టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ , ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి మహెూత్సవ శుభాకాంక్షలు



**అనంతపురం, ఫిబ్రవరి 14 : నవభూమి** నిరాడంబరుడు, నిగర్వి, రాజకీయ పరిపాలనా దీక్షాదక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి మహెూత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన సేవలను కొనియాడారు. సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపాడులో ఒక దళిత కుటుంబంలో మునయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారన్నారు. మే 8, 1972న దివంగతులయ్యారని తెలిపారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మరియు తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు సేవలు అందించారని పేర్కొన్నారు. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించారన్నారు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కూడా పనిచేయడం ఆయన ప్రత్యేకతల్లో ఒకటన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 1960 ఏప్రిల్ లో దళితులకు ఆరు లక్షల ఎకరాల బంజరు భూములు పట్టాల పంపిణీ చేశారని, 1961 మే 4న జీవో నెంబర్ 559 జారీ చేసి ప్రమోషన్లలో ఎస్టీ, ఎస్టీ, బీసీ వర్గాల రిజర్వేషన్లు కల్పించారని, వృద్ధాప్య పెన్షన్ పథకం ప్రారంభించారని, తెలుగును అధికార భాషగా, ఉర్దూను రెండవ భాషగా ప్రోత్సహించారన్నారు. ఆయన నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య ప్రవేశపెట్టారని, అప్పట్లోనే మధ్యాహ్న భోజన పథకం, స్కాలర్షిప్ పథకాలు అమలు చేశారని, ఇలా ముఖ్యమంత్రిగా పలు రకాల సేవలను ప్రజలకు అందించారని గుర్తు చేసుకున్నారు. కేంద్ర క్యాబినెట్ మంత్రిగా కూడా దామోదరం సంజీవయ్య పని చేశారని, కార్మికులకు బోనస్ అందించారని, నీతి, నిజాయితీకి ఆయన మారుపేరుగా నిలిచారని, చివరి వరకు విలువలతో కూడిన జీవనాన్ని సాగించారని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. అలాంటి మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని జిల్లా అధికారులు కూడా వారి శాఖల పరిధిలో, క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# 21 కంపెనీ ప్రతినిధులతో జాబ్ మేళా

## యర్రగొండపాలెంలో మెగా జాబ్ మేళాకు భారీ స్పందన ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం










**యర్రగొండపాలెం:** యర్రగొండపాలెంపట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియం లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ. వెనుకబడిన పశ్చిమ ప్రాంత నిరుద్యోగ యువత కోసం ఎన్ని జాబ్ మేళాలు అయిన నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో 21 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. అనంతరం టీడీపీ మండల నాయకులు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ సెంటర్ మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, పలు శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, భారీగా అభ్యర్థులు పాల్గొన్నారు.

# కస్తూరిభా విద్యార్థినీలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**కోసిగి. ఫిబ్రవరి14(నవభూమి)** జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కోసిగి కస్తూరిభా విద్యాలయం నందు పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం డాక్టర్ .మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ షబానా కంటి పరీక్ష నిపుణుడు , పారామెడికల్ ఆప్తమిక్ ఆఫీసర్ అయినా పి. శ్రీనివాసులు ఎం.పి.హెచ్.ఓ లు కే .ఎల్లప్ప , బి .శ్రీనివాసులు, సూపర్వైజర్ కే .రాముడు ఎమ్ ఎల్ హెచ్ పి లు యామిని, ఆశ కార్యకర్త దళవాయి ఇంద్రజ, ఉపాధ్యాయులు హాజరైనారు. కోసి గి మండలం నందు 58 విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.



# ముఖ్యమంత్రి కందుకూరు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పెషల్ ఆఫీసర్




**నెల్లూరు,ఫిబ్రవరి 12,(నవభూమి)::** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్"లో భాగంగా కందుకూరు నియోజకవర్గం పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న సందర్భాన్ని పురస్కరించుకొని కందుకూరు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అయిన యం సూర్య తేజ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా శానిటేషన్ పనులు, సివిల్ వర్క్స్, జంగల్ క్లియరెన్స్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అదే విధంగా స్థానిక ఏ.ఎమ్.సి మార్కెట్ యార్డు మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఏర్పాటు చేయనున్న స్టాల్స్, ఇతర ఏర్పాట్లపై నియమింపబడిన ప్రత్యేక అధికారులతో కమిషనర్ చర్చించి వివిధ సూచనలను జారీ చేశారు. స్థానిక దూబగుంట గ్రామం పరిధిలోని ప్రజాపార్కులో విద్యార్థులతో ముఖ్యమంత్రి మమేకమయ్యే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికి తీసే విధంగా చేపట్టాల్సిన పెయింటింగ్స్, ఇతర కార్యక్రమాలను కమిషనర్ పర్యవేక్షించారు.

# తాగునీటికి ఆటంకాలు పట్టించుకోని అధికారులు



**అమలాపురం .ఫిబ్రవరి 13.నవభూమి .** మామిడి కుదురు మండలం నగరం కొత్త రోడ్డు మల్లాయపాలెం బాబా నగర్ లో పూర్వం నుండి త్రాగునీటికి వియోగించు కుంటున్న బావినీటిని మోటర్లు పెట్టి వ్వే వాటికి %౦% తరలించడం పట్ల ఆకాలనీవాసులు త్రాగు నీరు లేక నానా ఇబ్బందులుపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. బాబా నగర్ కాలనీవాసులు పూర్వం నుంచి ఈ నూతినీరే త్రాగటానికి వాడుకుంటున్నారు. పూర్వం పంచాయితీ వారు తవ్వించిన బావి ఇచ్చట కుళాయి నీరు సక్రంగా సరఫరా కాదు ఈ గ్రామంలో కొంతమంది భవనాలు నిర్మించు కుని గ్రామస్తులు తాగే బావి నీరు మోటార్ల అమర్చి కాంట్రాక్టర్ లు ఇంటి ఓనర్ లు బిల్డింగులు తడుపుకుంటున్నారు త్రాగే నీరు ఈ విధంగా బావి నుంచి మోటర్లు వేస్తే నుయ్యి మండి తిరిగిపోతే త్రాగటానికి నీరు ఉండదు వచ్చేది వేసవికాలం ఇబ్బందిగా ఉంటుందని కొంతమంది గ్రామస్తులు మోటార్ల అమర్చిన కాంట్రాక్టర్ ఓనర్లకు ఎన్నిసార్లు చెప్పినా దౌర్జన్యంగా నూతి నుంచి నీరుమల్లించి బిల్డింగులు తలుపుకుంటున్నారని వరు వాపోతున్నారు . మోటర్లు తీయమంటే దౌర్జన్యానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.. దీనిపై ఎండిఓ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు దీనిపై పంచాయతీ సెక్రటరీ తెలియపరచమన్నారు. వారం రోజులైనా ఇప్పటికీ ఏ మాత్రం స్పందించడం లేదని. గ్రామస్తులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ మోటర్లు తీయించి గ్రామస్తులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.



# దామోదరం సంజీవయ్య సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల - నవ భూమి :** దామోదరం సంజీవయ్య సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి దామోదర%శీ% సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య 1960 జనవరి 11న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా,జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ విజయమ్మ ,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మించాలి


### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంత నిర్మించడానికి రూ.16,000లు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 261 అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిబంధనలు అనుసరించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. 256 గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో స్త్రీ,శిశు సంక్షేమశాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రత్నబాబు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పుల్వామా అమరవీరులకు అశ్రు నివాళులు

◆ మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు




**బాపట్ల - నవభూమి :** పుల్వామా దాడిలో అశువులు బాసిన అమరవీరులకు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఘనంగా నివాళులు అర్పించారు.మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సైనికులతో కలసి తాండ్ర సాంబశివరావు బ్లాక్ డే నిర్వహించారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన జమ్ముూకాశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 40 మంది వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ బాపట్ల పట్టణంలో బ్లాక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనికులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.పుల్వామా లాంటి ఘటనలను మాజీ సైనికుల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఇలాంటి పిరికిపందల చర్యలకు భారతీయ జవాన్లు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే లేదన్నారు.ఉగ్రవాదులను మట్టు బెట్టటానికి భారతీయ సేనలకు అత్యుత్తమమైన శిక్షణ కలిగి ఉన్నారని తెలిపారు.పుల్వామా ఘటనలో అశువులు బాసిన వీర సైనికుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి,అమరవీరులకు జోహార్లు అర్పించి,భారత మాతకు జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషరెడ్డి,సెక్రటరీ షేక్ కరిముల్లా,ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ నిజాముద్దీన్,సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ కృష్ణా రావు,వల్లూరి భావన్నారాయణ,కే ఆంజనేయులు, పి.రాధాకృష్ణమూర్తి,రుక్మనధరావు,బసివి రెడ్డి,పీతా సారథి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్‌లకు రహదారి

# భద్రతపై అవగాహన

**బాపట్ల - నవభూమి :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో స్కూల్ బస్ డ్రైవర్‌లకు ఉచిత వైద్య పరీక్షలు,రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశవ్వర్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని పర్సనల్ సమస్యలతో వత్తిడులకు లోనవుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదం జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.డ్రైవర్లు డ్రైవ్ చేసి ఇంటికి తిరిగొచ్చే వరకు ఇంటి దగ్గర భార్య,పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని డ్రైవర్లు గుర్తుపెట్టుకోవాలన్నారు.బస్‌లలోనూ ఆటోలలోనూ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం నేరమని తెలిపారు.బస్‌లను నడపడానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లను ఫోర్స్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు.టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని కోరారు.ప్రమాదాలలో గాయపడిన వారికి సాయం చెయ్యడానికి పౌరులు అందరు ముందుకు రావాలని,వారికి పోలీసుల నుండి గాని,మెడికల్ సిబ్బంది నుండి గాని ఏ విధమైన ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో




భాగంగా డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు.డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎస్.విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లు తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మరీ ముఖ్యంగా కంటి చూపునకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు.పిఎంజెవై జీవిత భీమా పథకంలో జాయిన్ కావాలని డ్రైవర్లను ఆమె కోరారు.డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్,టికె పరంధామ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ బస్‌లను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండేలా చూసుకోవాలని,హైవే జంక్షన్‌లలోను,కాలువ పక్క రోడ్‌లలోనూ డ్రైవ్ చేసేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు.బస్‌లో ప్రయాణించే విద్యార్థులు తమ కుటుంబ సభ్యులుగా భావించి వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఆర్టీసీ డిఎం బి.శ్రీమన్నారాయణ,ఆర్థవాల జిన్ట్ శ్రీనివాస రావు,స్పైకాల జిన్ట్ శ్రీమన్నారాయణ,కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రంగారావు,ప్రసన్నకుమారి,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పి.అంకమరావు,కిషోర్ బాబు,అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానం

# చేస్తే కఠిన చర్యలు



బాపట్ల - నవ భూమి : బహిరంగ మద్యపానం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాంబాబు హెచ్చరించారు.బాపట్ల పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న మద్యం షాపుల్లో మద్యం కొనుగోలు చేసి బ్రిడ్జి కింద తాగుతున్న వారిని పట్టుకుని హెచ్చరించారు.పట్టణంలో ఎవరైనా బహిరంగంగా మద్యపానం సేవిస్తే చట్ట ప్రకారం తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



**అమలాపురం ఫిబ్రవరి 14. నవభూమి** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు , ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకలు అంబెద్కర్ కోనసీమ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎ ఐ సిసి సభ్యుడు కామన ప్రభాకర రావు ఆధ్వర్యంలో శుక్ర వారం మండ పేటలో స్వర్గీయ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భము గా కామన మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో తొలి దళిత ముఖ్యమంత్రి గా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నీతి నిజాయితీ గల గొప్ప నాయకుడని అతి చిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రి గాను, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాను పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. శ్రీ సంజీవయ్య హయము లో రాష్ట్రం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.కాపు కులస్థులను వెనుక బడిన కులాలలో చేర్చిన ఘనత శ సంజీవయ్య దేనని పేర్కొన్నారు. సంజీవయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి అని పేర్కొన్నారు . అనంతరం మిఠాయి లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు గేదెల శ్రీనివాస్, కొండ దుర్గారావు, అందుకూరి సాయి, కె వెంకట సత్యనారాయణ, షేక్ సందాని, %ూ% సత్యనారాయణ, పిల్లి అప్పన్న, భాస్కరరావు, శివ,రాజు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య 104వ జయంతి

**బాపట్ల - నవభూమి :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జిడాక్టర్ గుదే రాజారావు పూలమాలలు వేసి మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు.బహుముఖ ప్రజ్ఞాశాలిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన ఖ్యాతికెక్కారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవీ కాలంలో అనేక విప్లవాత్మక పథకాలతో ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు.1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత ఏర్పడిన ప్రొవిన్షియల్ సభ్యునిగా నియమితులయ్యారన్నారు.ఇదే సందర్భంలో హెూం విభాగ సభ్యునిగా ఆయన సమర్థవంతంగా వ్యవహరించార న్నారు.1952లో మద్రాస్ అసెంబ్లీకి కర్నూలు రిజర్వుడు నియోజకవర్గం నుండి గెలుపొంది చిన్న వయసులోనే రాజాజీ కేబినెట్‌లో మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేశారన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు.1954 మే 7న సికింద్రాబాద్‌కు చెందిన బుచ్చయ్య కూతురు కృష్ణవేణమ్మను కులాంతర వివాహం చేసుకొని అభ్యుదయ భావాలకు ఆనాడే బీజం వేశారన్నారు.1955 ఆంధ్రరాష్ట్ర మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మిగనూరు-కోడుమూరు ఉమ్మడి అసెంబ్లీ నియోజకవర్గం నుండి రిజర్వుడు స్థానం నుండి దామోదరం సంజీవయ్య గెలుపొందారన్నారు.బెజవాడ గోపాల్‌రెడ్డి మంత్రివర్గంలో రవాణా,వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు.1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మంత్రివర్గ సహచరుడుగా పనిచేశారన్నారు.నమ్మిన విలువలకు జీవితాంతం కట్టబడిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. ప్రతి ఒక్కరు దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బండి కళ్ళ బాబురావు,గడ్డం ఏలియా,తమలపాకులు భాస్కర్ రావు,ఆనంద్,చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 35 మంది

**ఏలూరు, - నవభూమి :** ఉమ్మడి తూర్పు%-%పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 35 మంది పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన గురువారం సాయంత్రం నాటికి 8 మంది పోటీ నుంచి తప్పుకున్నారు. మొత్తం 54 మంది అభ్యర్థులు నామినేషన్లు దా ఖలు చేయగా, 11 మంది నామినేషన్లు పరిశీలనలో తిరస్కరణకు గురయ్యాయి. మరో 8 మంది పోటీ నుంచి నిష్క్రమించారు. నామినేష న్ల మొత్తం ప్రక్రియ ముగియడంతో ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు జరిగే పోలింగ్ ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది.పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే పేరాబత్తుల రాజశేఖరం(కూటమి అభ్యర్థి), కాట్రు నాగబాబు, షేక్ హుసేన్, కట్టా వేణు గోపాలకృష్ణ, కాండ్రేగుల నరసింహం, కాళ్లూరి కృష్ణమోహన్, కుక్కల గోవిందరాజు, కునుకు హేమాకుమారి, కైలా లావణ్య, గౌతంబాబు కొల్లు, చిక్కాల దుర్గారావు, తాళ్లూరి రమేష్, దత్తాత్రేయ నోరి, దిడ్ల వీర రాఘవులు(ఫీడీఎఫ్), దొరబాబు యాళ్ల, నీతిపూడి సత్యనారాయణ, పినిపే నాగభూషణశర్మ, పిప్పళ్ల సుప్రజ, పేప కాయల రాజేంద్ర, బొడ్డు శ్రీనివాసరావు, బొమ్మన బోయిన వీఎస్ఆర్ మూర్తి, బొమ్మిడి సన్నిరాజ్, బండారు రామ్మోహన్‌రావు, భీమేశ్వరరావు చిక్కా, మాకే దేవిప్రసాద్, మెర్ల శాస్త్రులు, మోకన అం బేద్కర్, రాజ పూడి, జేటీ.రామారావు, రేవులగడ్డ ముఖేష్‌బాబు, వానపల్లి శివగణేష్, ఎం శ్రీనివాస రావు, శ్రీనివాస్ విష్ణువజ్జుల, జీవీ సుందర్, హాసన్ షరీఫ్ బరిలో నిలిచారు.ఉపసంహరణ అభ్యర్థులు..గద్దె విజయలక్ష్మి, డాక్టర్ కవల నాగేశ్వరావు, పచ్చిగోళ్ల దుర్గారావు, పేరాబత్తుల సత్యవాణి, బాలాజీ గుండుమోలు, పిళ్లంగోళ్ల లీలా నగేష్, సత్తిరాజు స్వామి, చక్రపాణి.పట్టభద్ర ఓటర్లు 3,14,984 పోలింగ్ కేంద్రాలు 456 తూర్పు%-%పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు (ప్రస్తుత) ఆరు జిల్లాల్లో 456 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు.




3,14,984 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. పురుష ఓటర్లు 1,83,347 మంది కాగా, మహిళా ఓటర్లు 1,31,618 మంది ఉన్నారు. మొత్తం 19 మంది ట్రాన్స్‌జె ండర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారు.ప్రశాంత ఎన్నికలకు సహకరించండి ఆర్వో వెట్రిసెల్వి జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేం దుకు అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు. ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సమక్షంలో పోటీలో నిలిచిన అభ్యర్థులతో వెట్రిసెల్వి గురు వారం సమావేశం నిర్వహించారు. టీవీ, ఇతర సోషల్ మీడియా ప్రచార కోసం మీడియా సర్టిఫి కేషన్ మోనటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వివరించారు. ఏవైనా సందేహాలుంటే టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు సంప్రదించాలన్నారు. ఏఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఎమ్మెల్సీ బరిలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.ఎన్నికల నియమావళి పాటించాలి ఎన్నికల పరిశీలకురాలు సునీత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియామవళి పాటించాలని, అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల పరిశీల కురాలు కె.సునీత సంబం?ధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో గురువారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు 70 జోన్లు ఏర్పాటు చేసి, జోనల్ అధికారులను నియమించామని, 95 మంది రూట్ ఆఫీసర్లు వి?ధుల్లో ఉంటారన్నారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ సిబ్బంది కి అధికారులు అవసరమైన శిక్షణ అందించా లని సునీత సూచించారు. పటిష్ట బందో బస్తుతో ఏలూరులో కౌంటింగ్ జరుగుతుందని, ఇక్కడే స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఇప్పటికే పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు మొదట విడత శిక్షణ పూర్తి చేశామన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఏలూరు నుంచి ఏఆర్వో వి.విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయ రాజు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.ఖ

# ఉసురుతీసిన చేగోడి

**రణస్థలం, - నవభూమి :** చేగోడి ఓ చిన్నారి ఉసి రితీసింది. గొంతులో ఇరుక్కొని ఊపిరాడక ఆ చిన్నారి మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రావాడ పంచాయతీ లంకపేట గ్రామానికి చెందిన కిల్లారి ఈశ్వరరావు, శ్రీదేవి భార్యభర్తలు. వీరికి కుమారుడు ఢిల్లీశ్వరరావు, ఏడాదిన్నర వయసు గల పాప సోణాక్షిత ఉన్నారు. పిల్లలతో వారి జీవితం సంతోషంగా సాగిపోతుంది. ఈ క్రమంలో గురువారం తల్లి శ్రీదేవి ఇంటి పనులు చేస్తున్న సమయంలో పాప సోణాక్షితకు చెగొడి ఇచ్చింది. దీన్ని తినే క్రమంలో ఆ చిన్నారి గొంతులోకి అడ్డంగా ఉండిపోయింది. దీంతో ఊపిరాడక త్రీవ అస్వస్థతకు గురైంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొండములగాం కమ్యూనిటీ ఆసుపత్రికి తీసు కొచ్చారు. అయితే అప్పటికే ఆ చిన్నారి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదన వర్ణణాతీతం. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

